**MERI MAATI MERA DESH**

USHARAMA NSS unit conducted Plantation Drive under the aegis of Meri Maati Mera Desh (MMMD), initiated by Government of India on Azadi Ka Amrit Mahotsav. In this activity 80 saplings were planted in Telaprolu village, Krishna District as the adopted village of the Usharama College. In this Plantation drive, students were actively participated and also took rally and pledge on Plantation in future







USHA RAMA
COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
AUTONOMOUS
On NH-16 Telaprolu, Near Gannavaram, Krishna District - 521109.
PH: 99497 12255, www.usharama.edu.in
MERI MAATI MERA DESH


GPS Map Camera
Telaprolu, Andhra Pradesh, India
HVRM+P7R, YRK NAGAR, Telaprolu, Madiga Gudem, Andhra Pradesh 521109, India
Lat 16.592302°
Long 80.883168°
09/08/23 11:25 AM GMT +05:30
Google

epaper.eenadu.net

# మహాత్ములను స్మరించుకుందాం



ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



ఉంగుటూరు: తేలప్రోలులో మొక్క నాటుతున్న శ్రీహరిబాబు, విద్యార్థులు

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్ములను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఏజీఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్ అన్నారు. కళాశాలలో బుధవారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 'నా మట్టి-నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీరామ్ మొక్కలు నాటి విద్యార్థులతో దేశ అభ్యున్నతి కోసం కృషి చేస్తామనే ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు ఎం.డి.నూర్, చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

**కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే:** ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించి, పుట్టిన భూమి, నివసిస్తున్న దేశం, ప్రాంతాన్ని గౌరవించడం, వీరులను స్మరించుకుని వారి స్ఫూర్తిని ఇనుమడింప చేసేందుకు నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని మండలంలోని కోలవెన్ను, మారేడుమాక, మంతెన, ఉప్పులూరు, దావులూరు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాలకు ఎంపిక చేసిన మండల స్థాయి అధికారులు గ్రామంలో పర్యటించి మొక్కలను నాటారు.

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే:** భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఇతర దేశాలకంటే ఎంతో గొప్పవని.. వాటిని స్వదేశీయులుగా గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీహరిబాబు అన్నారు. ఉంగుటూరు, గన్నవరం మండలాల్లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా బుధవారం 'నా మట్టి- నా దేశం', 'నేల తల్లికి నమస్కారం- వీరులకు వందనం' కార్యక్రమాలను నిర్వహించారు. తేలప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద ఉషారామా కళాశాల విద్యార్థులతో కలిసి శ్రీహరిబాబు మొక్కలు నాటారు. కొండపావులూరులో గన్నవరం ఎంపీడీవో సత్యకుమార్, అల్లాపురంలో ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, మానికొండలో ఉంగుటూరు ఎంపీడీవో శేషగిరిరావు, నందమూరులో తహసీల్దార్ వనజాక్షి మొక్కలు నాటారు. దేశ ఔన్నత్యాన్ని కొనియాడారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Date : 10/08/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI KRISHNA ) PageNo : 04

# ఎన్ ఎస్ ఎస్ ఆద్వర్యంలో మొక్కలు నాటిన ఉషారామ విద్యార్థులు






**ఉంగుటూరు, ఉదయతార :** ఉంగుటూరు మండలం, తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు తేలప్రోలు గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి శ్రీహరిబాబు మాట్లాడుతూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృపాకుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. వి శ్రీహరిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తేలప్రోలు గ్రామ పంచాయతీ 4 వ వార్డు అభ్యర్థి పోటీకి రెండు నామినేషన్లు

**ఉంగుటూరు, ఉదయతార :** ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామ పంచాయతీ 4వ వార్డ్ అభ్యర్థులుగా గాదిరెడ్డి మోహనరెడ్డి,గుల్లపల్లి నందీప్ లు బుధవారం నామినేషన్ దాఖాలు చేశారు.ఎన్నికల అధికారి దుర్గాప్రసాద్,కార్యదర్శి కృపాకుమార్ ల సమక్షంలో అభ్యర్థులు నామినేషన్ల ను సమర్పించారు.